# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.01.07.2025.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన పరిసర ప్రాంతాలను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖరా బాబు ఐ.పి.ఎస్.గారు

ఈ రోజు నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం దేవస్థాన ఈ.ఓ.శ్రీ శీనా నాయక్ గారితో కలిసి దేవస్థానం మహా మండపం నుండి కనక దుర్గానగర్, ఇటీవల ఆక్రమణలు తొలగించిన ప్రదేశాలను, కుమ్మరి పాలెం సెంటర్ లోని టి టి డి స్థలం, పున్నమి, భవాని ఘాట్స్ పరిశీలించారు.

జాతీయ రహదారి నుండి మహా మండపంవైపు రావడానికి రిటైనింగ్ వాల్ వద్ద చెక్ పాయింట్, రథం సెంటర్ వైపు నుండి వ్యతిరేక దిశలో దేవస్థానం వైపు వాహనాలు రాకుండా బారికేడ్స్ ఏర్పాటు విషయాల గురించి, భక్తుల సౌకర్యార్థం కనకదుర్గ నగర్ నుండి మహా మండపం వరకు బ్యాటరీ వాహనాల ఏర్పాటు, రథం సెంటర్ లో సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్ ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు గురించి ఈవో వివరించారు.

మున్సిపల్ ఆఫీస్ వద్ద గల హోల్డింగ్ ఏరియా అభివృద్ధి, అక్కడ నుండి భక్తులను దేవస్థానం నకు చేర్చే ఏర్పాట్ల గురించి ఏ.ఈ. కోటేశ్వరరావు, పశ్చిమ ఏ.సి.పి శ్రీ దుర్గారావు గార్లు వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితో పాటు, దేవస్థాన ఈ.ఓ.శ్రీ శీనా నాయక్ గారు, ఆడిషనల్ డి.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారు, పశ్చిమ ఏ.సి.పి శ్రీ దుర్గా రావు గారు, ఏ.ఈ. కోటేశ్వరరావు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

★★★